

సాధారణ ఓట్ల నమోదు నేటితో ఆఖరు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అందుకు నేడు (డిసెంబర్ 8) చివరి రోజని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ తెలిపారు. రాజ్యాంగం ప్రకారం 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోనేందుకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 8 వరకు నమోదుకు అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఓటర్ జాబితాలో మీ పేరు లేకుంటే నేడు చివరి రోజని వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు.

ముంచుకొస్తున్న 'మాండూస్'

- జిల్లా యంత్రాంగం అలర్ట్
- కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్ 9491077356 ఏర్పాటు
- సహాయక చర్యలకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు
- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్, ఎస్‌పి వెల్లడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు రానున్న నాలుగు రోజులు మాండూస్ తుఫాన్ కారణంగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన మేరకు సహాయక చర్యలు అందించుటకు జిల్లా యంత్రాంగం పూర్తి సమాయత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలో సమావేశమందిరంలో మండూస్ తుఫాన్ సహాయక చర్యల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్‌పి రిశాంత్ కుమార్‌రెడ్డితో కలసి ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండూస్ తుపాను కారణంగా రానున్న నాలుగు రోజులు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇందుకు సహాయక చర్యలకు ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసామని, జిల్లా సచివాలయంలో కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 9491077356 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శాఖలవారీగా తుపాను సమయంలో నిర్వహించవలసిన సహాయకచర్యల ధులను కేటాయించామని తెలిపారు. అలాగే వైద్య, విద్యుత్, తాగునీటి సరఫరా, పౌరసరఫరా శాఖలను అప్రమత్తం చేసామని తెలిపారు. అత్యవసర సహాయక చర్యల్లో భాగంగా పోలీస్, అగ్నిమాపకశాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వీరిని సురక్షిత ప్రాంతాలకు చేర్చే ప్రయత్నానికి అధికార యంత్రాంగానికి ప్రజలు సహకరించగలరని, దీని ద్వారా ప్రాణనష్టం జరగకుండా నివారించగలమని ప్రజలను కోరారు. నీరు అధికంగా ప్రవహించే కాజ్‌వేలు, వాగులు, వంకలను ప్రజలు సిబ్బంది హెచ్చరించిన మేరకు దాటవద్దని సూచించారు. అత్యవసర వైద్యసేవల నిమిత్తం ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందస్తుగా సురక్షితంగా ఆసుపత్రులకు చేర్పించాలని వైద్యాధికారులను ఆదేశించడం జరుగుతుందని తెలిపారు. రైతులు వారు నిలువ చేసిన పంట ఉత్పత్తులను సురక్షితంగా టార్బలిన్ షీట్‌లతో కప్పి ఉంచడం ద్వారా కొంత మేర పంట నష్టం జరగకుండా నివారించవచ్చని అన్నారు. ఎస్‌పి మాట్లాడుతూ తుపాను సహాయక చర్యలలో భాగంగా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సహాయక చర్యల నిమిత్తం 2 ప్లటూన్స్ ఎస్‌డిఆర్ఎఫ్ బందాలను అందుబాటులో ఉంచామన్నారు. అలాగే జిల్లా పోలీస్ యంత్రాంగం ద్వారా అవసరమైన ప్రదేశాల్లో ముందస్తుగా బలగాలను ఏర్పాటు చేసామని, సహాయక చర్యలకు అవసరమైన మెటీరియల్‌లను అందుబాటులో ఉంచుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం సూచనల మేరకు ప్రజలు సహకరించాలని తెలిపారు.

శవాన్ని పూడ్చేదెలా..!

- దళిత శ్మశాన వాటికలో గ్రానైట్ వ్యర్థాలు
- జాతీయ రహదారిపై ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గ్రానైట్ వ్యర్థాలు ఇష్టానుసారం దళితుల శ్మశాన వాటికలో పడేయడంతో శవాన్ని పూడ్చేందుకు ఇబ్బంది కావడంతో చిత్తూరు రూరల్ మండలం అనుపల్లి దళితవాడవాసులు శవంతో సహా చిత్తూరు- వేలూరు జాతీయ రహదారిపై ధర్నాకు పూనుకున్నారు. దీంతో దాదాపు గంటసేపు ట్రాఫిక్ స్తంభించి కిలోమీటర్ల పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి తహశీల్దార్ పార్వతమ్మ, టూటౌన్ పోలీసులు, రెవెన్యూ సర్వేర్ ధనుంజయ అక్కడికి చేరుకొని ఆందోళనకారులతో చర్చించారు. గ్రానైట్ వ్యర్థాలతో శ్మశానానికి దారిలేకుండా చేయడంతో పాటు శ్మశానాన్ని నింపేసిన వారిపై కఠినచర్యలు తీసుకునే అంతవరకు ధర్నా విరమించబోమంటూ అనుపల్లి దళితవాడ యూత్ అసోసియేషన్ నాయకులు రెవెన్యూ, పోలీస్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో శ్మశానదారిలో గ్రానైట్ వ్యర్థాలను పడేసిన కనకరాజులు నాయుడుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రేపటిలోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి మృతుడి శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.

సర్వే నంబర్ 511లో 13 సెంట్లు స్థలంలో అనుపల్లి దళితులు స్మశానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు వంద సంవత్సరాలుగా దళితవాడలో మరణించిన వారిని ఖననం చేస్తున్నారు. ఇటీవల కనకరాజు నాయుడు అనే వ్యక్తి శ్మశాన తనపొలానికి ఉన్న ఆరడుగుల దారిని 20అడుగులు వెడల్పు చేస్తూ జెసిబిలతో గ్రానైట్ వ్యర్థాలను శ్మశానదారిలో పడేస్తూ శ్మశానాన్ని నింపేశాడు. బుధవారం అనుపల్లి దళితవాడకు చెందిన ఎల్.సుబ్రమణ్యం మతి చెందాడు. మృతుని శవాన్ని ఖననం చేసేందుకు వెళ్లడా శ్మశానం గ్రానైట్ వ్యర్థాలతో నిండిపోవడంతో ఆగ్రహించిన దళితులు జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. అనంతరం రెవెన్యూ పోలీస్ అధికారుల హామీతో ధర్నా విరమించారు.



సెవెన్త్ వేలూరు -చిత్తూరు జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న అనుపల్లి దళితవాడ వాసులు

శ్మశానాలకు కంచి వేసి కాపాడండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

జిల్లాలో ఉన్న దళితవాడల శ్మశానాలకు కంచి వేసి కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రతి దళితవాడకు స్మశానం ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ నేటికీ అనేకచోట్ల శ్మశాన లేకపోవడం దారుణమని అన్నారు. రోజురోజుకీ భూఆక్రమణలు పెరుగుతున్నాయనటానికి నిదర్శనమే చిత్తూరు రూరల్ అనప్పపల్లి దళితస్మశానం. ఈ శ్మశానంలో గ్రానైట్ వ్యర్థాలతో నింపేశారు. శవాలను ఎలా పూడ్చాలని ప్రశ్నించారు. దళితులందరూ ఐక్యంగా రోడ్డుపై ఆందోళన చేశారంటే సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితి ఒక్క అనప్పపల్లిలో కాదు జిల్లాలో అనేక దళితవాడలో ఇదే సమస్యతో సతమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దళితువాడలో ఉన్న స్మశానాలను కాపాడాలని పట్టిక కంచి వేయాలి.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు మానుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పదేళ్ళ లోపు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగించడంలేదన్న రాష్ట్రప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి ప్రకటన మోసపూరితమైందని మరోసారి రుజువైందనిసిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు బుధవారం ఓ ప్రతికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 'ముఖ్యమంత్రి ఎవర్నీ తొలగించమని' భరోసా ఇచ్చిన మరుక్షణమే ఇది తాత్కాలికమేనని ప్రభుత్వ జీవోలే స్పష్టం చేస్తున్నాయని అన్నారు. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం తక్షణం ఆ జీవోను ఉపసంహరించాలని, అందరినీ రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై ఇటువంటి కక్షపూరిత విధానాన్ని ప్రభుత్వం విడనాడాలని, తన ఎన్నికల హామీ మేరకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

'పరమహంస'లో 21వ క్రీడాదినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి- శాంతిపురం: శాంతిపురంలోని శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ పాఠశాలలో 21వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయ జాయింట్ కరస్పాండెంట్ రాధాకష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలోలనూ రాణించాలని..విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. క్రీడలకు.. చదువుకు సమ ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి కషి చేస్తున్న ఏకైక పాఠశాల అని కొనియాడారు. విద్యాలయ వార్షిక క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆధునీకరించబడిన ఈతకొలనును ప్రారంభించారు. క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్, విద్యాలయ పూర్వ విద్యార్థులు భాస్కర్, బెలిజియం దేశానికి చెందిన జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీలోలి పనిచేస్తున్న వినయ్, విద్యాలయ పీటీఏ మెంబర్ డాక్టర్ రాఘవేంద్ర, లివర్త సాఫ్ట్ వేర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్, విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు



ప్రజాశక్తి- చౌడేపల్లె: మామిడి, ఇతరపంటలో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధ్యమని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయశాఖ అధికారిణి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. మండలంలోని ఆమినిగుంట రైతుభరోసా కేంద్రంలో బుధవారం స్థానిక రైతులకు వరి, వేరుశనగ, మామిడి పంటల సాగుపై (ఆత్మ) శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ పంటల సాగులో సేంద్రియ ఎరువులు, జీవన ఎరువుల వాడకం, విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన పెంచుకోవాలన్నారు. ఇందుకు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని తద్వారా అధిక దిగుబడులు సాధించుకోవచ్చు అన్నారు. రైతు భరోసా కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యానవనశాఖ అధికారిణి సంతోషి కుమారి మాట్లాడుతూ మామిడిలో తేనెమంచు పురుగు, కాండం తొలుచు పురుగు, పండుఈగ నివారణ పద్ధతులపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో విహెచ్ఎ గణేష్, అంజనీ కుమార్, రమణప్ప, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరవీరుల సేవలను స్మరించుకుందాం: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అమరవీరుల సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు. త్రిసాయిధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ అధికారి వారి సిబ్బంది ఎన్‌సిసి విద్యార్థులు, మాజీ సైనికులు పిసిఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ర్యాలీగా జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయానికి చేరుకుని సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశసరిహద్దుల్లో దేశం కోసం శత్రుదేశాల సైన్యం, టెర్రరిస్టులతో నిత్యం పోరాటం చేస్తూ వీరమరణం పొందిన జవాన్ల కుటుంబ సభ్యులకు అండగా నిలవాల్సిన బాధ్యత దేశప్రజలపై ఉందన్నారు. ఎన్‌సిసి క్యాడేట్లు మంచి పౌరులుగా ఎదగాలన్నారు. అమరవీరుల కుటుంబసభ్యుల సంక్షేమానికి దేశ ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.విజయ శంకర్ రెడ్డి, సిబ్బంది, ఎన్‌సిసి సుబేదార్ శ్రీసత్యనారాయణ, హవెల్దార్ గణేష్, మాజీ సైనికులుపాల్గొన్నారు.



అమరవీరుల సంక్షేమ నిధికి విరాళం అందిస్తున్న జిల్లా కలెక్టర్

నీవానదిలో అడ్డంకులు తొలగించండి: కమిషనర్



నీవానది పరివాహక ప్రాంతాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మాండూస్ తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో నగరంలో ముందస్తు నష్టనివారణ చర్యలు వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ నీవానది పరివాహక ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. తుపాను ప్రభావంతో 8వ తేదీ నుంచి భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ముంపు ప్రాంతాలైన వీరభద్రకాలనీ, ఈశ్వరునిగుడి, దోబీఘాట్ తదితర ప్రాంతాల్లో పరిశీలించి ప్రజారోగ్య విభాగం అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రధానంగా నీవానదిలో ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. వీరభద్రకాలనీ వద్ద నీవానది ఇరువైపులా మట్టిని, వ్యర్థాలను తొలగించాలన్నారు. వర్షాలతో నదిలో నీటిమట్టం పెరిగినా... వరద నీరు సాఫీగా ముందుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కల్వర్టర్ల వద్ద పూడికమట్టి తొలగించాలన్నారు. తుపాను నేపథ్యంలో ఇంజనీరింగ్ విభాగం, ప్రజారాజ్యవిభాగం సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేయడంతో పాటు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలన్నారు. నగరపాలక అధికారులు, వార్డు కార్యదర్శులు సెలవులు పెట్టాలన్నారు. అనంతరం కమిషనర్ నగరం కొంగారెడ్డిపల్లిలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, లోకనాథ్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం మెకానిక్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ అండర్ -19 బాస్కెట్‌బాల్ బాల,బాలికల జట్లకు క్రీడాకిట్లను అందించారు. కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములతో పనిలేకుండా ఉన్నతమైన లక్ష్యం కోసం శ్రమించాలన్నారు. దేశం కోసం ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంగ్రాయ నాయుడు, సహాయ కమిషనర్ గోవర్ధన్, కోచ్ ఉదయ్ భాస్కర్, సురేష్‌కుమార్, ఎన్‌పి.జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



బాస్కెట్ బాల్ క్రీడాకారులతో నగర కమిషనర్ అరుణ

ఎస్వీ యూనివర్శిటీ టోర్నమెంట్‌లో 31 పతకాలు 'విజయం' సొంతం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తిరుపతిలోని ఎస్వీ యూనివర్శిటిలో నాలుగు రోజులపాటు నిర్వహించిన ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్లలో స్థానిక మిట్లూరులోని విజయం సైన్సు అండ్ ఆర్ట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వివిధ క్రీడాపోటీల్లో పాల్గొని 31పథకాలు సాధించిన్నట్లు విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో యువశ్రీ హైజంప్ గోల్డ్‌మెడల్, కిరణకుమార్ బాక్సింగ్ గోల్డ్‌మెడల్, మహేశ్వరి షాట్‌పుట్ ద్వితీయ స్థానం, యువశ్రీ, రమ్య, చందన, రూపలు రన్నింగ్ కాంపిటీషన్‌లో తృతీయ స్థానం సాధించిన్నట్లు తెలిపారు. అలాగే బాలుర స్టాఫ్‌బాల్ విభాగంలో 12మంది ద్వితీయ స్థానం, బాలికలు కోకో లో 12 మంది ద్వితీయ స్థానం సాధించారని ఈ సందర్భంగా విజేతలను తేజోమూర్తి అభినందించారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శశికుమార్, శరత్‌కుమార్‌లతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న తేజోమూర్తి

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపు



ప్రజాశక్తి- కుప్పం: నిరంతరం కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్న సిఐటియు మహాసభలు 19,20వ తేదీలలో చిత్తూరులో జరగనున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం కుప్పం సిఐటియు సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులసమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. మహాసభల్లో మూడు సంవత్సరాలు కాలంలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించి పోరాటాలకు పదును పెడతామని తెలిపారు. 19వ తేదీ చిత్తూరులో మహాకార్మిక ప్రదర్శన జరుగుతుందని ఈ ప్రదర్శనలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కుప్పం ప్రాంతంలో కార్మికులు అనేకరకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కనీసవేతనాలు అమలు కావడంలేదని తెలిపారు. కార్మికులకి వేతనాలు ఇవ్వకుండా వేధింపులు గురిచేస్తున్నారని ఇతర అన్నిరకాల కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం వేదిక కానున్నయని తెలిపారు. ఈమహాసభల్లో కుప్పం ప్రాంతంలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆశ, అంగన్వాడి, మున్సిపల్, హాస్పిటల్స్ వర్కర్స్ పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు 9వ తేదీ వరకు అవకాశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకొనేందుకు ఈనెల 9వ తేదీ వరకు అవకాశం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ తెలిపారు. జాబితాలో పేర్లు లేకుంటే రెండో విడతగా గత నెల 23 నుంచి డిసెంబరు 9వ వరకు ఓటరుగా నమోదు చేసుకోనేందుకు అవకాశం ఇచ్చారని తెలిపారు. ఓటు నమోదు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఆన్‌లైన్లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించుటకు సంబందిత విఆర్ఓలు ఇంటి వద్దకు రావడం జరుగుతుందని ఆ సమయంలో వారికి ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారి ఒరిజినల్ సర్టిఫికెట్లును చూపించాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్లు నమోదుకు అర్హత కలిగిన వారు డిసెంబరు 09 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కళోత్సవ పోటీల్లో వెదురుకుప్పం విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో కార్వేటినగరం డైట్ కళాశాలలో జరిగిన కళోత్సవ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపారు. గురువారం జానపద గేయం నత్యాలు, శాస్త్రీయ నత్యాలలు, డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఎన్.శ్రీవిద్య, సోఫియా, సోనియా,జాలి, శ్రీ సాయి, లక్ష్మీ మానస, జూనియర్ కళాశాల విద్యార్థి తులసి ప్రభుత్వ విద్యా శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ పురుషోత్తం, కోఆర్డినేటర్ డాక్టర్ వరలక్ష్మి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వెదురు కుప్పం ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి అభినందించారు. పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన గైడ్ టీచర్ భద్రావతి, ఉపాధ్యాయులు శ్యామల, జ్యోత్స్న, విజయలక్ష్మి, మురళీరెడ్డి, మునిరత్నం, ఉమా,శంకర్, ఈశ్వరయ్య తదితరులు ప్రశంసించారు.

పట్టుపురుగుల పెంపకంతో లాభాలు

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని అగరం రైతు భరోసా కేంద్రంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన సహకారంతో పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ పెట్టుబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు హనుమంతరాయ మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో రైతులు మరింత అధిక దిగుబడులు పట్టు పురుగుల పెంపకంలో నూతన పద్ధతులు, మల్బరీ ప్లాంటేషన్ లో మొక్కకు మొక్కకు మధ్య రెండు అడుగుల దూరం, వరుస వరుసకు మధ్య ఆరడుగులు ఉండేలా నాటుకోవాలన్నారు. పచ్చరొట్టె ఎరువులు 45 రోజుల అనంతరం పూత దశలో ఉన్నప్పుడు భూమిలోకి కలియదున్నడంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారి నాగరాజు, పట్టు పరిశ్రమ అధికారి శ్రావణి, సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు, రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విగ్రహాల వద్ద కొనసాగిన నిరసన

ప్రజాశక్తి- రామకుప్పం: మండల కేంద్రంలో వివాస్పదమైన విగ్రహాల విషయంలో దళితులు రెండో రోజు బుధవారం ఆందోళనకు దిగారు. అంబేద్కర్ విగ్రహం, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి శిలాఫలకం రెండు సామాజిక వర్గాలు ఘర్షణ వాతావరణంలో నెలకొల్పిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన నిరసన బుధవారం కొనసాగించారు. ఇక్కడే వంటావార్పు నిర్వహించుకున్నారు. కుప్పం సర్కిల్ ఇన్స్పెక్టర్ రియాజ్ అహ్మద్, ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, సిబ్బందితో విగ్రహాలకు భద్రత పటిష్టంగా ఏర్పాటు చేశారు.

టీడీపీ నాయకుల పర్యటన

ప్రజాశక్తి- వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలంలో గురువారం టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త చిట్టిబాబునాయుడు నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. మండలంలోని కొమరగుంట పంచాయతీ గోవిందవారిపల్లె గ్రామంలో ప్రజలతో కలిసి మాట్లాడారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థ అయిన రోడ్లను మరమ్మతులు చేయడం లేదని.. దీంతో ప్రజలు ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు లోకనాథ్ రెడ్డి, మోహన్, మురళీ, నరసింహ యాదవ్, చంగల్రాయరెడ్డి, చంద్రబాబురెడ్డి, రాజారెడ్డి, గంగయ్య, రమణారెడ్డి, బాలాజీ రెడ్డి, వరప్రసాద్, కార్తీక్, వెంకటేష్ , రజనీకాంత్, మల్లికార్జున యాదవ్, మోహన్ యాదవ్, సురేష్ కుమార్‌రెడ్డి, ఉదయ్ కుమార్, సంజీవయ్య పాల్గొన్నారు .

యాదవులపై దాడులు మానుకోవాలి

ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని.. మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ ఆరోపించారు. పుంగనూరులోని ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ గూండాలు ధ్వంసం చేసిన సంఘటనపై బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిందన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకుని వైసీపీ గుండాలు భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఇది రాజకీయ కక్షతో దాడి చేశారని ..సుమారు ఐదు కోట్ల ఆస్తి నష్టం జరిగిందన్నారు. రామచంద్ర యాదవ్‌ని అంతం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. యాదవులపై దాడి జరిగితే సహించబోమని.. రాబోవు ఎన్నికల్లో బీసీలు సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి గూండాలు రెండు రోజుల క్రితం తమ ఇంటి వద్ద మారమహోమం సష్టించారని.. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని.. రక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘం చలో పుంగనూరు నిర్వహిస్తే అన్ని ప్రాంతాల్లోనూ పోలీసులు అడ్డుకొని వాహనాలను నిలిపివేస్తున్నారన్నారు. తమపై జరిగిన దాడికి బెదరమని.. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఇది అంతం కాదని.. ఆరంభం మాత్రమే అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి యాదవ సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ ప్రణాళికల తయారీపై అవగాహన

ప్రజాశక్తి-రొంపిచెర్ల: గ్రామ పంచాయతీ ప్రణాళికలపై సర్పంచులు, ఉద్యోగులు అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి అన్నారు. ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు పారిశుధ్యం వంటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీలో ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామాభివద్ధిలో సర్పంచులే కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వం అభివద్ధి పనులకు మంజూరు చేసిన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. అభివద్ధి పనులలో ఎక్కడా నిర్లక్ష్యం చేయరాదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, సర్పంచులు నాగిరెడ్డి, ఇబ్రహీం ఖాన్, అన్సర్ బాషా, హేమలత, ఏపీఎం బ్రహ్మానంద రెడ్డి, ఏపీవో బాలమురళీ, రిసోర్స్ పర్సన్లు హరిబాబు, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సిన్లు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని వల్లిగట్ల పంచాయతీ గల్లావారిపల్లె గ్రామంలో బుధవారం 50 పశువులకు పశువైద్య సిబ్బంది వ్యాక్సిన్లు వేశారు. ఏహెచ్ఏ మహేష్, అటెండర్ సురేష్ ఆవులకు, దూడలకు వ్యాక్సిన్లు వేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని సోమల, కందూరు, పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివద్ధి కమిటీ సమావేశాన్ని సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. అభివద్ధి కమిటీ ఛైర్మన్ ఎంపీపీ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని.. గ్రామీణ ప్రాంతాలలో వ్యాధులు వచ్చినప్పుడు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలను కాపాడాలన్నారు. వైద్యాధికారి జయసింహ మాట్లాడుతూ హాస్పిటల్ నిర్వహణ నిధులు ఉన్నాయని.. అయితే గతంలో చేసిన పనులకు నిధులను వెచ్చించాల్సి వస్తుందని తిరిగి నూతన పనులను గుర్తించి అంచనాలను తయారుచేసి నివేదికలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైద్యాధికారులు జయశంకర్, రమ్యశ్రీ, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు వరదం వెంకటరమణ, వెంకటేశ్వరరావు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ

పార్టీలో కష్టపడేవారికే ప్రాధాన్యత

మాజీ మంత్రి అమరనాథరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అమరనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి- వి.కోట: పార్టీలో బాధ్యతగా పనిచేసే వారికే మొదటి ప్రాధాన్యతని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి తెలిపారు. వి.కోట లోని రెండు వేర్వేరు కల్యాణ మండపాల్లో బుధవారం మండలంలోని పార్టీ క్లస్టర్, యూనిట్ , బూత్, సెక్షన్ ఇన్‌ఛార్జీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దష్ట్యా ఎన్నికలు ఎప్పుడైనా ఉండవచ్చన్నారు. ఇలాంటి తరుణంలో గ్రామస్థాయిలో పార్టీ పూర్తి పటిష్టత సాధించేందుకు బూత్, సెక్షన్ లెవెల్‌లో మంచి అవగాహన.. పట్టు ఉన్న సభ్యులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కమిటీలోని సభ్యులే కీలకమని భవిష్యత్ లో పార్టీ తరపున చేపట్టే కార్యక్రమాలన్నీ వారి ఆధ్వర్యంలోనే జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది జనవరిలో లోకేష్ బాబు పాదయాత్ర మొదలవుతుందని.. 15 రోజులపాటు జిల్లాలో ఈ యాత్ర సాగబోతుందన్నారు. యాత్ర పూర్తయిన వెంటనే నియోజకవర్గం పైనే పూర్తి దష్టి సారిస్తానన్నారు. ముఖ్యంగా ఓటర్ లిస్టు పై ప్రత్యేక దష్టి పెట్టాలని.. 2019 ఎన్నికల ఓటర్ లిస్టుకు ఇప్పటి ఓటర్ లిస్ట్ లో మార్పులను గమనించాలన్నారు. దీంతో పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలను చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. ప్రజల్లో సైతం చంద్రబాబు రావాలనే కాంక్ష బలంగా కనిపిస్తోందని... వచ్చే ఎన్నికలలో ఏదో విధంగా వైసీపీ అధికారంలోకి రావాలని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని.. ప్రతిఒక్కరూ చాలా జాగ్రత్తగా పని చేస్తేనే వచ్చే ఎన్నికల్లో మనం గెలిచే పరిస్థితి ఉంటుందన్నారు. అధికారం వచ్చాక అందే ఫలాలు కచ్చితంగా కష్టపడే వారి కందించే బాధ్యత తీసుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రనాయుడు, రంగనాథ్, రాంబాబు ఈశ్వర్, చౌడప్ప, ఉమర్, ధీరజ్, శబరీష్, రామ్మూర్తి, శివకుమారి పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదు'

ప్రజాశక్తి-శాంతిపురం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తీవ్ర పదజాలంతో దూషించడంపై మండల వైసీపీ నేతలు మండిపడ్డారు. బుధవారం శాంతిపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి మాట్లాడుతూ మనోహర్ తన స్థాయి, చరిత్ర తెలుసుకుని మాట్లాడాలన్నారు. బీసీలకు ఎవరేం చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా.. అని సవాల్ విసిరారు. బీసీలకు టీడీపీ చేసిన మేలేంటో గణాంకాలతో రావాలని.. తామేం చేశామో ప్రజలు ముందు చెబుతామన్నారు. ఇంకోసారి సీఎంను విమర్శిస్తే మనోహర్ ను కుప్పంలో తిరగనివ్వమని హెచ్చరించారు. పొట్ట కూటి కోసం వచ్చి చంద్రబాబు పేరు అడ్డు పెట్టుకుని దారుణాలు చేస్తున్న వలసపక్షి మనోహర్ అని విమర్శించారు. జడ్పీటీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఏకవచనాలతో మాట్లాడటం తగదన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి మనోహర్‌ది కాదని.. మరోసారి ఇలా మాట్లాడితే ప్రజలే తిరగబడతారన్నారు. వైసీపీ నేత విజయ్ కుమార్, ఎంపీటీసీ వెంకటేష్, శంకర్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, గోవిందప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

అన్నమయ్య గృహాన్ని వెంటనే నిర్మించాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: తిరుమల కొండపై అన్నమయ్య గహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్ని పున ఃప్రతిష్ఠ చేయాలని కోరుతూ జైభారత్, అన్నమయ్య గహసాధన సమితి సంయుక్త జాతీయ అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ విజయ శంకర స్వామి అన్నారు. బుధవారం సాధన సమితి యాత్ర బంగారుపాళ్యం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్వేది నుంచి తిరుమల కొండ వరకు 11 లక్షల యాభై వేల సంతకాలతో రెండు నెలల నుంచి జరుగుతున్న అన్నమయ్య గహ సాధన చైతన్య రథయాత్ర జిల్లా అంతా పర్యటిస్తోందని, జానపద వత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బంగారు మురళీ సౌందరాజన్ ల ఆధ్వర్యంలో భజన కళాకారుల బందాలు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు అన్నమయ్య గహ సాధన ఉద్యమానికి మద్దతుగా కళాకారులు సహకరించాలన్నారు. తిరుమల కొండపై అన్నమయ్యకు జరిగిన అపచారంపై ప్రతిఒక్కరూ ప్రశ్నించాలని భక్తులను కోరారు. టీటీడీ బోర్డు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. జైభారత్ జాతీయ కార్యదర్శులు ఖదిజ్ఞాసి అరవిన్సర విన్ సర్కార్, ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి చౌడవరపు వంశీ, రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి జి కుళ్ళయప్ప, ఖదిజ్ఞాసి గురు గోవింద్ కుళ్ళయప్ప, జైభారత్ రాష్ట్ర నాయకులు ఖదిజ్ఞాసి రాఘవదాస్, ఖదిజ్ఞాసి సూర్యసేన్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

ప్రజాశక్తి- పాలసముద్రం: మండలపరిధిలోని అన్నిగ్రామాల్లో అభివద్ధి పనులు చేయుటకు కలసికట్టుగా ప్రజాప్రతినిధులు అధికారులు కషి చేయాలని ఎంపీపీ శ్యామల శివప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు అనుబలగన్ తెలిపారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్.విద్యావతి, తహశీల్దార్ బాబు సమీక్షంలో సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఈసమావేశానికి విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ప్రజలు మండలకార్యాలయాల చుట్టూ తమ సమస్యను తీసుకుని ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిందని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటు వారి సమస్యలను సకాలంలో పరిష్కారం చేస్తేనే ప్రభుత్వం అనుకున్నది నెరవేరుతుందని అన్నారు. ఎంఈఓ రాజేంద్రప్రసాద్, డాక్టర్ మోహన్‌కష్ణ, ఏపీఎం ఫరీద్ మస్తాన్, కోఆప్షన్ నెంబర్ జ్ఞానవేలు, వైస్ఎంపీపీ పుష్ప, ఎంపీటీసీ గోవింద రాజులు, లిఖిత, సర్పంచులు సీబా, జీవిత మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు?

జనరల్ న్యూస్

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మండలం అయ్యంరెడ్డిపల్లి గ్రామంలో దండపల్లి కష్ణప్ప వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుమారులు అయ్యంరెడ్డిపల్లి, శ్రీరంగరాజపురం, కష్ణాపురం పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కష్ణప్ప కుమారులు రామమూర్తితోపాటు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కమ్మపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కార్వేటినగరంలో జరిగిన కళా ఉత్సవాల్లో కమ్మనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు పావని, తనుష్, జయలక్ష్మి కార్వేటి నగరంలో జరిగిన పోటీలలో ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు అనిత తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

వాలీబాల్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: వాలీబాల్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వాలీబాల్ కోశాధికారి మురారి అధ్యక్షతన ఉపాధ్యాయులు రాము జూనియర్ కళాశాల మైదానంలో పంపిణీ చేశారు. బంగారుపాలెం నుంచి పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరులో జరుగు ఏడో ఆంధ్రప్రదేశ్ సీనియర్ అంతర్ జిల్లాల వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న చిత్తూరు జిల్లా స్త్రీ, పురుషుల జట్టు క్రీడాకారులకు దుస్తులను వితరణ చేశారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏం తులసి రెడ్డి, కార్యదర్శి జి కష్ణారెడ్డి, జిల్లా మాజీ కోచ్ సుదర్శన్ నాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లక్కనపల్లిలో పారిశుద్ధ్య చర్యలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో మురుగునీటి కాలువలను సర్పంచ్ కష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శుభ్రం చేయించారు. బీసీ కాలనీవాసులు సర్పంచ్‌కు కతజ్ఞతలు తెలిపారు.

టీఏఆర్ఎల్ సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పలమనేరు: మండల విద్యాశాఖాధికారి లీలారాణి ఆధ్వర్యంలో బుధవారం టీఏఆర్ఎల్ మెటీరియల్‌ను పాఠశాలలకు పంపిణీ చేశారు. ఇదివరకే రెండు విడతల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని..విద్యార్థులకు తెలుగు, గణితంలో పూర్తిస్థాయి అభ్యసన సామర్థ్యాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో జరుగుతున్న నాడు నేడు పనులను బుధవారం సర్వశిక్షా అభియాన్ ఏపీసీ వెంకటరమణారెడ్డి పరిశీలించారు. రాయలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి వేగవంతంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ హేమలత, హెచ్ఎం రత్నమ్మ, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు నరసింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బీసీ చైతన్య సమితి

మండలాధ్యక్షులు గా చిన్నరెడ్డెప్ప

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఆంధ్రప్రదేశ్ బీసీ చైతన్య సమితి మండల అధ్యక్షుడిగా మంచూరి చిన్నరెడ్డెప్పను ఎంపిక చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బత్తల రమణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో చైతన్య పర్చడానికి కషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ బీసీ చైతన్య సమితి ఆధ్వర్యంలో బీసీల అభ్యున్నతికి కషి చేయాలన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు మంచూరి చిన్నరెడ్డెప్ప మాట్లాడుతూ బీసీ లు అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా శక్తి వంచన లేకుండా కషి చేస్తానని తెలిపారు.

వైభవంగా సుదర్శన హోమం

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బుధవారం అర్చకులు వేదమంత్రాలు.. మంగళ వాయిద్యాల నడుమ సుదర్శన హోమం, అభిషేకం ,గరుడసేవ, జల హారతి పూజలు వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత విగ్రహాలకు పట్టు వస్త్రాలు.. పూలహారాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మండపంలో సుదర్శన హోమంలో పట్టు వస్త్రాలు, పండ్లు, నవధాన్యాలు, ఎండు కొబ్బరి తో పాటు నెయ్యి వేస్తూ వైభవంగా పూజలు చేశారు. ఉభయదారులుగా చిత్తూరు సుజాత, రాజారెడ్డి దంపతులు, హైదరాబాద్ కు చెందిన ప్రతాప్ కుమార్, బెంగళూరుకు చెందిన వినిల్ కుమార్, యూఎస్ఏ కి చెందిన శేషాద్రి రంగస్వామి, ఆలయ మేనేజర్ వెంకటేశులురెడ్డి పాల్గొన్నారు.

సర్పంచులకు రెండు రోజుల శిక్షణ

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురు, శుక్రవారం రెండు రోజులపాటు గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టాల్సిన అభివద్ధి ప్రణాళికలపై సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులతో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికలను 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు



చలో విజయవాడ

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు విజయవాడలో బుధవారం జరగబోవు బీసీ గర్జన కార్యక్రమానికి మంగళవారం నాడు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవాడకు బస్సు ద్వారా బయలుదేరారు. కార్యక్రమంలో జడ్పిటిసి కష్ణమూర్తి, మండల కోకన్వీనర్ రామ్మూర్తి, సర్పంచ్ చంద్రాయన్, సింగల్ విండో చైర్మన్ కష్ణమూర్తి, ఎంపీటీసీలు ఈశ్వర్, వెంకటేశు, వైస్‌యువత అధ్యక్షులు చరణ్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: జగన్మోహన్‌రెడ్డి పాలనలో సామాన్య మధ్యతరగతి వర్గాల ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల టిడిపి నాయకులు ఆనంద్, మాజీ ఎంపీపీ మురళి అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజరెడ్డి, మురళీకష్ణ, సుధాకర్‌రెడ్డి, గంగప్ప, ముబారక్ తాజ్, కష్ణారెడ్డి, మురళీకృష్ణ, నాగిరెడ్డి, లింగాపురం సర్పంచ్ రుద్రమనాయుడు, మణి, గణేష్ పాల్గొన్నారు.

మాతాశిశుమరణాలను తగ్గించాలి

ప్రజాశక్తి-యాదమరి: మాతాశిశు మరణాలను తగ్గించడమే వ్యాధినిరోధక టీకాల ఉద్దేశమని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం కీనాటంపల్లి గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని ప్రజలకు వందశాతం వ్యాధి నిరోధక టీకాలు వేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని సూచించారు. ప్రభుత్వం వైద్య పరంగా ప్రవేశపెట్టిన అన్ని పథకాలపై సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే క్షయ, కుష్టు వ్యాధి గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ దిల్షాద్, మహిళా ఆరోగ్య కార్యకర్త అమ్ములు, ఆశా అంజలి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు పెంచాలి

ప్రజాశక్తి-రొంపిచర్ల: అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల నమోదు సంఖ్యను పెంచాలని జిల్లా ఐసీడీఎస్ పీడీ నాగ శైలజ అన్నారు. ఆమె బుధవారం పాలెం వీధి, దద్దాలవారి పల్లి, చెన్నారెడ్డి గారి పల్లి, బెస్తపల్లి, వారణాసి వారిపల్లి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ మెయిన్ సెంటర్లలో కనీసం 20 మంది, మినీ కేంద్రాలలో 15 మంది పిల్లలు ఉండాలన్నారు. అలాగే అంగన్వాడీలు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి పౌష్టికాహారం రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీడీపీవో రాజమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు అలివేలు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా గ్రామాల్లో ఉపాధి పనులు గుర్తించాలి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ఉపాధి హామీ పథకంలో కొత్త పనులను గుర్తించి కూలీల సంఖ్య పెంచాలని జడ్పీటీసీ సభ్యులు సుకుమార్ తెలిపారు. మండలంలోని మాంబేడు సచివాలయంలో గురువారం ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులను గుర్తించి కూలీల సంఖ్య పెంచాలని.. వంద రోజులు పూర్తి చేసేలా పనులను చేపట్టాలని కోరారు. ఏపీవో హిందు, , వీఆర్‌వో కష్ణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-సోమల: ఈనెల 8,9,10 తేదీలలో వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి మండలంలోని చెరువులు, కుంటలు తదితర ప్రదేశాలను నిత్యం పర్యవేక్షించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, హౌసింగ్ ,వ్యవసాయ శాఖ, రోడ్లు మరియు భవనాల శాఖ విద్యుత్ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-యాదమరి: తుపాను కారణంగా సచివాలయ సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు చిట్టిబాబు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శివరాజ్, ఇరిగేషన్ అధికారులు, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-సోమల: ప్రాథమిక పాఠశాలల్లో మూడు, నాలుగు, ఐదు తరగతులలో తెలుగు, గణితం పాఠ్యాంశాలను మరింత నాణ్యతగా బోధిస్తూ పిల్లల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కషి చేయాలని డీఆర్‌పీబ లోకనాథం కోరారు. నంజంపేట ఎంపీపీ పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యా విధానాలను, సామర్థ్యాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోద, సిబ్బంది బేబీ, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

గొడుగుల వితరణ

ప్రజాశక్తి-యాదమరి: మండలంలోని 12.కమ్మపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకష్ణ భజన మందిరానికి పెదకంటిపల్లి గ్రామానికి చెందిన లింగయ్య ఉత్సవ గొడుగులను వితరణ చేశారు. బుధవారం సాయంత్రం ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులకు గొడుగులు, సారెను సమర్పించారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, లోకేష్, గిరి, గోవిందమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

